

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పోలేరమ్మ జాతర గోడ పత్రిక ఆవిష్కరణ



**నెల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త- వైద్యం** దేశ వ్యాప్తంగా ప్రసిద్దిగాంచిన వెంకటగిరి పోలేరమ్మ జాతర గోడపత్రికను శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న దేవాదాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో వెంకటగిరి శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కరపత్రాలు, వాల్ పోస్టర్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. వెంకటగిరిలో శ్రీ పోలేరమ్మ వారి జాతర మహోత్సవాన్ని నిర్వహించడానికి కోటి రూపాయలు నిధులను మంజూరు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. వెంకటగిరిలో పోలేరమ్మ జాతర మహోత్సవం ఈ నెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించడానికి కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వెంకటగిరిలో గత సంవత్సరం పోలేరమ్మ వారి ఉత్సవాలలో స్వర్ణాభరణాలను తయారు చేసి అమ్మవారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఏడాది శ్రీ పోలేరమ్మ వారికి స్వర్ణ పాదాలు చేయించడానికి కమిటీ వారు నిర్ణయించారని, పోలేరమ్మ ఉత్సవాల నాటికి అమ్మవారికి పాదాలు చేయించి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటామని ఆయన అన్నారు. స్థానిక శాసనసభ్యులు కమిటీ సభ్యుల సహకారంతో అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మవారి జాతరలో రెండు రోజులు పాటు తాను వెంకటగిరిలోనే ఉంటానని ఆయన తెలియజేశారు. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, నెల్లూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసరావు, వెంకటగిరి పోలేరమ్మ తల్లి దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, నూతన ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనర్జీ మేనేజ్మెంట్‌లో ఎస్ఈఐఎల్ ఎనర్జీకి సిఐఐ జాతీయ అవార్డు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** భారతదేశంలో అతి పెద్ద ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ ఐపిపిలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ భారత పరిశ్రమల సమాఖ్య నుండి ప్రతిష్టాత్మకమైన నేషనల్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మెనేజ్మెంట్ 2024 గెలుచుకున్నట్లు ప్రకటించింది. ఎస్ఈఐఎల్ యొక్క ప్రాజెక్టు 1కి ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్‌గా విశిష్ట గుర్తింపు లభించింది. ఈ అవార్డును గెలుచుకోవడం ఇంధన రంగంలో ఎస్ఈఐఎల్ యొక్క నాయకత్వ దక్షత, విద్యుత్ ఉత్పత్తి, వినియోగ యజమాన్యంలో శ్రేష్టత, అంకితభావానికి నిదర్శనం. హైదరాబాద్‌లో జరిగిన 25వ నేషనల్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మెనెజ్మెంట్ 2024 వేడుకల్లో కంపెనీ ప్రతినిధులు జెవిఎల్‌హెచ్ నాగేశ్వర్ రావు, హెడ్ ఆపరేషన్స్ సపోర్ట్ అండ్ పెర్ఫార్మెన్స్ మానిటరింగ్, శ్రీ రామచంద్రమూర్తి భువనగిరి, డిజిఎం ఇంజనీరింగ్, నారాయణ బొడ్డు, ఎజిఎం అసెట్ ఫర్ఫార్మెన్స్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ తమ సిబ్బందిని అభినందించారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును అందుకోవడం మాకు ఆనందంగా ఉంది. ఇది ఎనర్జీ మెనేజ్మెంట్, స్థిరత్వం కోసం మా కృషిని ధృవీకరిస్తుంది. కార్బన్ ఉద్గారాల తగ్గింపు కోసం మా సిబ్బంది నిబద్ధత, కార్యదీక్షతకు ఇది నిదర్శనం, వారి కృషి ఫలించింది. ఇంధన రంగంలో అగ్రగామిగా ఉన్నందుకు మేము గర్విస్తున్నామన్నారు. ఈ అవార్డు శక్తి నిర్వహణలో నూతన ఆవిష్కరణలు, శ్రేష్ఠతను కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది. పర్యావరణంపై సానుకూల ప్రభావం చూపే ప్రయత్నాలకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కలిసిన బుచ్చి చైర్‌పర్సన్,కౌన్సిలర్లు



**బుచ్చి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్‌పర్సన్ వైసిపి నాయకురాలు మోర్ల సుప్రజ, మోర్ల మురళీ, వైసిపి కౌన్సిలర్లు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్, రాచూరు సత్యనారాయణ బేటి అయ్యారు. వీరి బేటిపై సర్వత్రా ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు.వీరంతా టిడిపి లో చేరినట్లేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.వీరితో పాటు మరికొంతమంది కౌన్సిలర్లు కూడా టిడిపిలో చేరేందుకు పూర్తి స్థాయిలో చర్చిలు జరిగినట్లు తెలుస్తొంది. ఏది ఏమైనప్పటికి ఎమ్మెల్యేని కలవడం మరో సారి పార్టీ మార్పుకు (టిడిపి)గ్రీన్ సిగ్నల్ అని తెలుస్తొంది.అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ది చేయగలం అని వీరు వ్యాఖ్యానించడం కొసమెరుపు.

## విద్యుత్ ప్రమాదాల నివారణా చర్యల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** విద్యుత్ ప్రమాదాల నివారణా చర్యల పోస్టర్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి విడుదల చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయానికి విద్యుత్ అధికారులు తరలివెళ్లారు. విద్యుత్ ప్రమాదాల నివారణా పోస్టర్లను ఎమ్మెల్యే దగుమాటి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఇఇ కె.ఎస్.బెనర్జీ, ఇన్‌చార్జ్ డిఇ సి.హెచ్.శ్రీనివాసులరెడ్డి, కావలి టౌన్ ఎఇ వై.వసంతరావు, ఎఇ కమర్షియల్ కె.అనంతరాం, తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణా చర్యలపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపడుతున్నామని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కావలి ప్రాంతంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారుల్ని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

## టీడీపీ నేతలును పరామర్శించిన పోతుల రామారావు



**కందుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు తల్లి చల్లా లక్ష్మమ్మ, కందుకూరు పట్టణ మాజీ అధ్యక్షులు చుట్టుగుంట టీడీపీ నాయకులు కంద్రా మాల్యాద్రి తండ్రి సోమయ్యలు గురువారం మరణించగా విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు శుక్రవారం ఓగూరు, చుట్టుగుంట గ్రామాల్లోని నివాసాలకు వెళ్లి చల్లా శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రిలను పరామర్శించి ఇరువురి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. పోతుల వెంట వంగపాటి మోహన్, చల్లా మాధవరావు, బెజవాడ ప్రసాద్, మర్రిపూడి కొండలరావు, కంద్రా యువరత్న చౌదరి, కంద్రా మాలకొండయ్య, కంద్రా హరిబాబు తదితరులు ఉన్నారు.

## సచివాలయ కార్యదర్శుల బదిలీలు



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లాలోని నెల్లూరు నగరపాలక సంస్థ ఇతర మున్సిపాలిటీలలో విధులు నిర్వహించుచున్న వార్డు సచివాలయ కార్యదర్శులకు సంబందించిన అంతర్గత బదిలీల కొరకు 72 మంది దరఖాస్తూ చేసుకున్నారు.ఇందులో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు.బదిలీల కౌన్సిలింగ్ కు 53 మంది మాత్రమే సచివాలయ సిబ్బంది హాజరైనారు.వీరికి సంబంధించి ప్రక్రియ ప్రారంభించారు.కౌన్సిలింగ్ కు హాజరైన వారిలో వార్డు పరిపాలనా కార్యదర్శులు,వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్,సెక్రటరీలు,వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీలు,వార్డు శానిటేషన్ అండ్ ఎనిరాన్మెంట్ సెక్రటరీలు,వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు,వార్డు అమెనిటీస్ సెక్రటరీలు ఉన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,సెప్టెంబర్13ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి శుక్రవారం సాయంత్రానికి 15,200 క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చిచేరుతోంది. దీంతో 49.195 టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎస్ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు 50క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 10,000క్యూసెక్కులు వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 96.167 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## బస్సు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కొడవలూరు సెప్టంబరు 13 ప్రభాతవార్త:** యల్లాయపాలెం గ్రామ ప్రజలు బస్సు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కొడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామ ప్రజల సదుపాయార్ధం నూతన బస్సు సర్వీసును శుక్రవారం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందు అమె స్థానిక నాయకులు మంగళమేళాలతో ఘనస్వాగతం పలికేరు అనంతరం గూడిలో పూజలు నిర్వహించారు, తదుపరి యల్లాయపాలెం నుండి నెల్లూరుకు నూతన బస్సు సర్వీసుకు రిబన్ కటింగ్ చేసి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ముందుగా యల్లాయపాలె గ్రామస్తులకు ఎన్నికల సమయంలో నాగెలుపుకు కీలక పాత్ర పోషించిన యల్లాయపాలెం గ్రామ ప్రజలను కలుసుకోవటం నాకు ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్లగా యల్లాయపాలెం నుండి ఆర్టీసీ బస్సులేక తీవ్ర ఇబ్బందులకు వృద్ధులు, యువకులు పడేవారన్నారు. దీని కారణంగా ఆటోల్లో ప్రయాణాలు చేయాల్సి వచ్చిందని చేప్పారని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా బస్సు సర్వీసును ఏర్పాటు చేశామన్నరు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించు తరుణంలో, ఈ బస్సు సర్వీసు చాలా చక్కగా ఉపయోగ పడుతుందన్నారు. నిరుద్యోగ యువత కోసం నెల్లూరు, కనుపర్తిపాడులోని వి.పి.ఆర్ కన్వెన్షన్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నారు అని, ఈ జాబ్ మేళాలో కోవూరు నియోజకవర్గం యువతకు ముందుగా ప్రధ్యానత ఇవ్వటం జరుగుతుందని, ఈ అవకాశం యుత ఉపయోగించు కోవాలని కోరారు. క్యానస్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడానికి పికప్ బస్సు త్వరలోనే కోడవలూరు మండలానికి వస్తుందని మహిళలు ఈ అవకాశాని ఉపయోగించుకోవాలి అని సూచించారు. రాజకీయం ఎన్నికల వరకే అని నియోజకవర్గం అభివృద్దికి మరియు మీ గ్రామాల అభివృద్ధికి నాయకులు అందరు సమిష్టిగా కృషి చేయాలిని సూచించారు. సిపిఎం ముఖ్యనాయకుడు సీతారాం ఏచూరి మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో



ఆర్టీసి బిఎం మురళీ, మండల అధికారులు, కేతు వెంకటరమణరెడ్డి, ఏకోళ్ళు వంశీధర్‌రెడ్డి, గరిపాటి రాజేంద్ర, బొడుగు శ్రీనివాసులు, భూలోకం విజయ్‌కుమార్, చెక్కా మధన్‌మోహన్, కోడూరు సుధకర్‌రెడ్డి, బిజెపి నాయకులు మాల్యాద్రి, రామిరెడ్డి, జనసేన నాయకులు

## గిరిజన సంఘాలను అభివృద్ధి పరుస్తాం

### అమాయక గిరిజనులు
### గిరిజన కాలనీని దత్తత తీసుకున్నా..
### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**ముత్తుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** అమాయకులైన గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని వాటి కారణాలను తెలుసుకునేందుకు గిరిజనుల కోసం ఒక్క ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసి వారికి కావాల్సిన మౌళిక సదుపాయాలు అన్ని ఏర్పాటు చేస్తానని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముత్తుకూరు మండలంలోని పైనాపురం, దేవరదిబ్బ గిరిజన కాలనీలో నాయకులు, అధికారులతో కలిసి పర్యటించారు. గిరిజనుల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ అమాయక గిరిజనులు వారికి చదువు సంధ్యలు లేవని నిరక్షరాసులు ఎక్కువగా వున్నారని ఎవరి దగ్గరైనా వెళ్ళి తమ గోడు చెప్పుకోవాలన్నా భయపడేవారని అన్నారు. ఈ గిరిజన కాలనీలో 100 కుటుంబాలు ఉంటే 46 మందికి ఆధార్ కార్డులు, 16 మందికి పెన్షన్లు, 29 మందికి ఇళ్ళస్థలాలు, అలాగే 41 మందికి సొంత ఇల్లు లేవని, 22 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో గిరిజనులు గోడు కూడా పట్టించుకోకుండా ఆనాటి శాసన సభ్యుడు దోచుకోవడం, దాచుకోవడం తప్పా గిరిజనుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికల ముందు నుంచి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం గిరిజన ప్రజలకు అండగా ఉంటానని చాలాసార్లు చెప్పానన్నారు. దేవుడు, నియోజకవర్గంలోని మీ అందరి ఆశీస్సులతో గెలిచానని మీ రుణాన్ని తీర్చుకుంటానన్నారు. ఈ గిరిజన కాలనీని దత్తతకు తీసుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కాలనీలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, పెన్షన్ ఏర్పాటుతో పాటు అధికారులే మీ వద్దకు వచ్చి ఆధార్ కార్డు లేనివారికి ఆధార్ కార్డు కూడా తీయించే ప్రక్రియను అధికారులను కూడా ఆదేశించామని తెలిపారు. అమాయక గిరిజనులకు తోడ్పాటు అందించాలే తప్పా వారిని నిరాశకు గురికాకుండా చూడాలన్నారు. అలాగే చదువుకోని గిరిజన పిల్లలకు చదువు చెప్పేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి



రామ్మోహన్ రెడ్డి, టిపి గూడూరు మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, ఈపూరు మునిరెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునికూరు రవికుమార్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, సర్పంచ్ కావలి విజయకుమార్, ఎల్లసిరి రాజేష్, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**కొండుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో గత ఐదు రోజులుగా వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు అక్కడ సాధారణ పరిస్థితులు ఏర్పడేంతవ రకు రాత్రింబవళ్ల శ్రమించిన తీరు పట్ల వరద బాధితుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా ప్రతి బాధితుడికి నిత్యవసర వస్తువులు అందేలా చూడడం, ఇళ్లల్లో బురద క్లీనింగ్, రోడ్లు కాలువలపై శానిటేషన్ కార్యక్రమాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. మురికి నీరు, బురద పూర్తిగా తొలగియేంత వరకు అక్కడే ఉండి, బాధితులకు అన్ని విధాలా తోడుగా నిలబడ్డారు. ప్రధానంగా అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజలు రోగాల భారిన పడకుండా ప్రతి ఇంటికి మందులతో కూడిన కిట్లు, సురక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి ఇంటికి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తిరుగుతూ బాధితులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకున్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా పని చేసి ప్రభుత్వ పెద్దల నుంచి ప్రశంసలు పొందారు .ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు భాగా పని చేశారంటూ నాగేశ్వరరావును మెచ్చుకున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలోవైభవంగా "స్తంభ ప్రతిష్ఠ" కార్యక్రమం



**నెల్లూరు,సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య** 50వ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని స్దానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయం 9.45నిముషాలకు వైభవంగా స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి సుజితమ్మ, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రత్నం జయరాజ్‌లు పాల్గొని స్తంభ ప్రతిష్ఠలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి జె.వెంకటసుబ్బయ్య మాట్లాడుతు వచ్చేనెల 3వ తేదీ నుండి 12 వ తేదీ వరకు దరసా బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. అలాగే ఈనెల 20 తేదీ నుండి మాలధారణ కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ఆధ్వర్యంలో వారి సూచలన మేరకు భక్తులకు ఎటువంటి అసౌకార్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో భక్తులకు మాల దారణ గావించటం జరుగుతుందన్నారు. భక్తులు అందరూ పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చక

## ఎవ్వరికి భయపడవద్దు నేనున్నా..రోగుల ఆరోగ్యాన్ని కాపాడండి

**జలదంకి,సెప్టెంబర్13,ప్రభాతవార్తః** ఉద్యోగులుగ మీరు ఎవ్వరికి భయపడవద్దు అండగ నేనున్న అదేసమయంలో రోగుల ఆరోగ్యాలను కాపాడడంలో నిర్లక్ష్యం వహించవద్దు జాగ్రత్తగ భాద్యతలు నిర్వర్తించదని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ అన్నారు.ఎంఎల్ కాకర్లశుక్రవారం జలదంకి ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్బంగ రోగులకు అందుతున్న సేవలు సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు.ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు.రికార్డులలో నమోదు కాబడివున్న రోగులకు ఫోన్‌చేసి స్వయంగ ఎంఎల్ఎ మాట్లాడా రు. అమ్మా మీరుఈరోజు ఆసుపత్రికి వేళ్ళార, వైద్య సేవలు అందాయా అంటు ప్రశ్నించారు.వారు చెప్పిన సమాదానంతో సంతృప్తి చెందారు.అంతకు ముందు ఎంఎల్ఎ ఆసుపత్రికి విచ్చేశారని తెలిసి కొందరు రైతులు ఇద్దరు డాక్టర్ల పనితీరుపై ఫిర్యాదుచేశారు.ఇక్కడ రోగులకు సేవలు సక్రమంగ అందడంలేదు,వారు చెప్పిందే వేదం,సిబ్బందిని కూడా వేదిస్తున్నారంటు వివరించారు.అందుకు స్పందించిన ఆయన వైద్యాదికారి శ్రీనివాసరావు, డాక్టర్‌లక్ష్మిలను ప్రశ్నించాడు. వారిరిరువురు ఫిర్యాదు పై కౌంటర్ ఇచ్చారు.ఇక్కడ వున్న ఆయన ఎపుడు ఆసుపత్రి వచ్చి డిస్టబ్ చేస్తుంటాడు,అయినదానికి కానిదానికి మామీద విరుచుకు పడతాడని ఎంఎల్ఎ దృష్టికి తీసుకువచ్చారు.అంతేకాకుండ ఆయన వల్ల మేమిక్కడ సక్రమ విధులు నిర్వహించే పరిస్తితిలేకుం డ పోతుందని వాపోయారు.కొందరు సిబ్బందికూడా ఇక్కడ మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అనడంతో ఆయన స్పందించారు.అన్నింటిని నేను చూసుకుంటా రోగులను జాగ్రత్తగ చూడడండని అన్నారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలు,మందుల నిల్వలు కూలంకుషంగ పరిశీలించారు.శవపేటికను బహూకరించిన వారి బంధువులు కూడ డాక్టర్‌ల తీరుపై ఫిర్యాదు చేశారు.శవపేటిక ఆసుపత్రి ఆవరణలోవుంచకూడదని అభ్యంతరం వ్యక్తంచేస్తు న్నారు. మేము ఒక మంచి ఉద్దేశ్యంతో బహూకరిస్తే వీరు ఈవిదంగ తమను అంటు వివరించారు. అందుకుకాకర్ల ఇక్కడ నిబందనలు వేరుగ వుంటాయి వారి అభ్యంతరాలను కూడా అర్దంచేసుకోవాలని నచ్చజెప్పారు. అంతకు ముందు ఆయన జలదంకి ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో వున్న స్థలాన్ని పరిశీలించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి కార్యకర్తలు ఆయనకు విన్నవించివున్నారు. అందులో భాగంగ కాకర్ల బస్టాండుకువిచ్చేశారు. బస్టాండ్ అపరిశుభ్రతపై ఆర్‌టిసి అధికారుల నిర్ల క్ష్యం ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గూర్చి స్తానికులు ఆయనకు వివరించారు స్పందించిన ఆయన నేనే వారితో మాట్లాడతాను బాగుకు చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చారు.ముందుగ ఆర్‌టిసి ప్రాంగణంలో ఇబ్బడిముబ్బడిగ వెలసివున్న ప్లెక్సీలు తొలగించండని నాయకులకు సూచించారు. కార్యక్ర మంలో ఆయన వెంట కూటమి నేతలు తల్లపనేని మధుసూదన్‌రావు,పూనూరు భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్,వడ్డే శ్రీనాద్‌రెడ్డి,ముడి కిషోర్‌రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు వున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రత్నం విద్యాసంస్దల ఎండి సాయిరోహిత్

### సిఎం సహాయ నిధికి రూ.5లక్షల విరాళం అందజేత

**నెల్లూరు,సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య** విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, రాష్ట్ర పురపాలకశాఖమంత్రి పొంగూరు నారాయణలను రత్నం విద్యాసంస్దల ఎండి కొర్రపాటి సాయి రోహిత్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన విజయవాడ వాసులను ఆదుకోవాలనే సదుదేశంతో ముఖ్యమంత్రి సహాయనిధికి సాయి రోహిత్ రూ.5లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ నగదు చెక్కును ఆయన స్వయంగా ముఖ్యమంత్రిని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కొర్రపాటి సాయి రోహిత్ మాట్లాడుతు వరద బాధితులకు పునరావాసం కల్పించటంలో వారిని ఆదుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామ్మోహన్‌నాయుడులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బాధితులను ఆదుకోవటంలో తమ సంత సహాయ సహకారాలు అందించేందకు నేడు రూ.5లక్షల చెక్కును అందించటం జరిగిందన్నారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు, ప్రజలకు ఆపదలో ఉన్న సమయాల్లో వారికి ఆదుకునేందుకు తాము ఎల్లప్పుడు సిద్దంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్దల జిఎం వేమిరెడ్డి విజయబాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరికి ఘననివాళి



**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండల సిపియం కార్యాలయంలో శుక్రవారం సిపియం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ఘననివాళులర్పించారు. ఆయన చిత్రపటాన్ని కార్యాలయంలో ఏర్పాటు చేసి ఆయన మృతికి సంతాప సూచికంగా సిపియం నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేటలో పోషక మాసోత్సవాలు



**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో పోషక మాసోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గందూరు మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి సౌజన్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలు వాడితే పోషక విలువలు వుంటాయని చెప్పారు. వీటిపై అందరు అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు డాక్టర్ రాజశేఖర్, సూపర్‌వైజర్ కోటేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలకి ఘన సన్మానం



**కలువాయి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై అవార్డు పొందిన జి.శ్రీలతను పాఠశాల సిబ్బంది గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించి సత్క రించారు. మండలంలోని కోటూరుపల్లి, ఎంపిపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నా బి శ్రీలత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎస్‌కె సల్మా; వైస్ చైర్మన్ ఉషాలక్ష్మీ, విలేజి సెక్రటరీ విజ య్ కుమార్ ,ఎఎన్ఎం,ఆశావర్కర్లు గ్రామస్తులు సిఆర్పిలు పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయని రాలు శ్రీలత విద్యా వవ్యస్థలో అందిస్తున్న సేవలను వారు కోనియాడారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



**చేజర్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** వాహానాలలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం వల్ల ప్రమాదాలు జరగకుండా కాపాడు కోవచ్చునని సంఘం సర్కిల్ ఇనస్పెక్టర్ వేమారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆదూరుపల్లి గ్రామ బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం సాయింత్రం ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం త్రాగి నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కుగా ఉందని అన్నారు. అలాగే డ్రంకన్న డ్రైవ్ తనీఖిలలో వాహన దారులకు మద్యం త్రాగి డ్రైవింగ్ చేసినవారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆన్‌లైన్ మోసాలకు యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చిన్నపిల్లలకు హత్యాఆచారులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. అలాంటివారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. చేజర్ల ఎస్ఐ ప్రభాకర్ వున్నారు.

## నిమజ్జనానికి తరలివెళ్లిన భగత్‌సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ గణనాధుడు



**కావలి, సెప్టెంబరు 13 ప్రభా తవార్త :** జనసేన పార్టీ సీనియర్ నేత యం.వి.సిద్దు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ గణేష్ ఉత్స వ కమిటీ గణనాధుడు కోలాహ లంగా కేరింతల మధ్య నిమ జ్జనానికి తరలివెళ్లాడు. కా వలి పట్టణ ఓవర్ బ్రిడ్జి సమీ పంలో ఏడు రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాధుడు డిజె శబ్దాల మధ్య యువకుల డాన్సులు, కేరింతలతో కోలాహలంగా నిమజ్జనం చేశారు. ఈ ఉత్స వ కమిటీ అధ్యక్షుడు సిద్దు నిర్వహించిన నిమజ్జన కార్యక్రమం కావలిని ఎంతగానో ఆకట్టుకుంది.

## నందవరం లో ఘనంగా హిందీ దివస్ డే వేడుకలు



**మర్రిపాడు, సెప్టెంబర్13ప్రభాతవార్త:** మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో హిందీ దివాస్ మరియు ఫ్రెషర్స్ డే వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాలలో కవిత,గాయని, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన వారికి నెహ్రూ యువకేంద్రం వారు బహుమతులను, మెమెంటోలను అందజేశారు. ఇంటర్, 10వ తరగతి లో గత సంవత్సరం మెరిట్ సాధించిన విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ జిల్లా ఫస్ట్ , స్కాలర్‌షిప్ కి ఎంపికైన నలుగురు విద్యార్థులకు ప్రిన్స్‌పాల్ లక్ష్మీనారాయణ , ఉపాధ్యాయులు జ్ఞాపికలు బహూకరించారు. అనంతరం ఇంటర్‌విద్యార్థుల ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈవేడుకల్లో విద్యార్థులు జానపద నృత్యాలతో అలరించారు.

## వరదబాధితులను ఆదుకుందాం రండి



**బుచ్చి సెప్టెంబర్ 13 ప్రభా తవార్త** డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో విజయవాడ వరదబాధితులను ఆదుకుందాం రండి కార్యక్రమాన్ని శుక్రవారం నారాయణపురంలో నిర్వ హించారు. చిన్నారులు చిట్టి చేతులతో పెద్దల వద్దకు వెళ్లి వరద బాదితులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా సహాయ సహకారులు అందించారు. ఈకార్యక్రమానికి సహకరించిన వారికి చీదరాల చెన్నయ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ తుమ్మల కల్పన, పేరెంట్స్ కమిటి చైర్మన్ మోర్ల గోవర్ధన్, మిండా వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ వర్కర్ రాజేశ్వరి, గ్రామ యువత పాల్గొన్నారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ముత్తుకూరు అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు సూపర్‌వైజర్ అమ్ములమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అములమ్మ మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉండే ఆహారం అతిచవకైన ఆకుకూరలు, అందుబాటులో ఉంటే పండ్లు, చిరుదాన్యాలు ముఖ్యంగా రాగులు, సజ్జలు, గోదుమ, నువ్వులు రోజు వారి ఆహారంతో ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే తగినన్ని త్రాగునీరు తీసుకోవాలని, వేరుశెనగ చిక్కీలు, ఆకుకూరలు, పప్పులు తీసుకోవాలన్నారు. 0-5 సంవత్సరాల పిల్లలకి ప్రతి నెల ఎత్తు, బరువు చూసి తల్లులకి చెప్పాలి. ఈ కార్యక్రమంలో కార్యకర్త లక్ష్మి, గ్రామంలోని తల్లులు పాల్గొన్నారు.

## కామాక్షి తల్లికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** మండల కేంద్రం కామాక్షి నగర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. అదే విధంగా సాయంత్రం పూల అలంకరణ అర్చకులుచే అలంకరించడంతో అమ్మవారు భక్తులకు ఆదిపరాశక్తి రూపంలో దర్శనమిచ్చారు. రాత్రి భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ కాలనీ వాసులు వ్యవహరించారు.

## మర్రిపాడులో ఘనంగా గురుపూజోత్సవం



**మర్రిపాడు, సెప్టెంబర్13ప్రభాతవార్త:** మర్రిపాడు మండల స్థాయి గురుపూ జోత్సవాన్ని మర్రిపాడు ఉన్నత పా ఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహిం చా రు. ఈసందర్భంగా జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయ అవార్డు అందుకున్న రంగనాయకులు, ఉమామహేశ్వ రరావ్‌లను , మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఒ.రాధాకృష్ణమూర్తి, వై.శ్రీని వాసులు, షేక్ షాహిన్‌బేగం, బి.రాధా కృష్ణయ్య, ఎన్.రాజేశ్వరి, ఎన్.వెంకటేశ్వర్లు, మరియమ్మ, ఐ.భాస్క ర్, షేక్ షాజహాన్, పి.వెంకటేశ్వర్లు,పఠాన్ ఖాసింరజ్వి, ఐ.వెంకటేశ్వరరెడ్డి, పి.శ్రీనివాసులులను మర్రిపాడు మండల విద్యాశాఖ, సాహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమం లో మర్రిపాడు మండల విద్యాశాఖాధికారి -1 జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్ర దమైన దని మంచి సమాజాన్ని నిర్మించడం ఉపాధ్యాయుడి వలన మాత్రమే సాధ్యమవుతుందన్నారు. సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకుడునాగేశ్వరరావ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే విద్యార్థికి జీవితాన్ని ఇచ్చేది ఉపాధ్యాయుడేనన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసులు, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ హనుమంత రాజు, విశ్రాంత ఎంఇఒ జొన్నా సత్యనారాయణ, సాహో ఫౌండేషన్ సభ్యులు కర్యావుల రమణయ్య, పోలిరెడ్డిపల్లి, కంపసముద్రం ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, ఎమ్మార్జీ రాజేంద్రకుమార్, మండలంలోని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, సిఎంఆర్‌టి ఉపాధ్యాయులు, విద్యార్థులు , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యం మెరుగుకు చర్యలు



**కందుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ కే.అనూష తెలిపారు. శుక్రవారం ఆమె మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. మురుగునీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాల సీజన్ మొదలైనందున దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు ముందస్తుగా తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. పట్టణ ప్రజలను అంటూ రోగాల భారిన పడకుండా స్వచ్ఛ కందుకూరు లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. పలు ప్రాంతాల్లో ఆమె క్షుణ్ణంగా పరిశీలన చేశారు.

## వారాహి అమ్మవారి విశిష్టతతెలిపే యాత్ర



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** భక్తులకు శ్రీ వారాహి అమ్మవారి పై ఉన్న అపోహలు తొలిగించి, విశిష్ట తెలియజేసేందుకు శ్రీ వారాహి మహా రథయాత్ర ఈ నెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు,శ్రీ ఆదివారాహి శక్తి టెంపుల్ ట్రస్ట్ ఉపాసకులు శ్రీ మహారుద్ర స్వామి తెలిపారు.స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మహా రథయాత్ర నిర్వహించనున్నామని తెలిపారు.తొలిరాజు తిరుపతి పట్టణంలో ప్రారంభమైన నెల్లూరు,ఒంగోలు,విజయవాడ,రాజమండ్రి కాకినాడ,అనకాపల్లి వరకు మహా రథయాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు.తిరుపతి మహానగరంలో జీవలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో యాత్ర ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమువుతుందని అన్నారు.యాత్ర కొనసాగుతున్న సమయంలో భక్తులను భాగస్వామి చేస్తూ బిల్వ,మారేడు,యాప,జిమ్మీ తదితర మొక్కలను నాటుతూ,భక్తులకు ఉచితంగా అందిస్తూ,నాటిస్తూ,విశిష్ట తెలియజేస్తూ యాత్ర కొనసాగుతుందని తెలిపారు.యాత్ర జరుగుతన్న సమయంలో సాయింత్రం అయిన ప్రాంతంలో వారాహి మహా యాగం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కొనసాగిస్తామని తెలిపారు.వారాహి యాత్రలో పాల్గొని సేవ చేయాలనుకునే భక్తులు వివరాల కోసం 9492247456 ను సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో ట్రష్ట సభ్యులు నిఖిలేష్ నాయుడు సుధారాణి,మణి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఉలవపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలోని 6 సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఉలవపాడు మండల విద్యుత్‌శాఖాధికారి డి.శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు 11కేవీ లైన్లలో చెట్లు తొలగించుట జరుగుతుందని, కావున విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని తెలియజేశారు.

## స్వచ్ఛతహే సేవ పారిశుధ్య కార్యక్రమాలు విజయవంతం చేయండి



**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** స్వచ్ఛతహే సేవ పారిశుధ్య కార్యక్రమాలు విజయ వంతం చేయాలని బోగోలు ఎంపిడివో వెంకట సుబ్బారావు తెలిపారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛతహే సేవ పారిశుధ్య కార్యక్రమాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో మాట్లాడారు. సెప్టెంబరు 17వ తేది నుంచి అక్టోబరు 2వ తేది వరకు జరుగు రోజు వారి కార్యక్రమాలు గురించి పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. అన్ని గ్రామ పంచాయతీలలో పెద్దఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. మురికి కాలువలలో పూడిక తీయడం, చెత్త కుప్పలు తొలగించడం, ప్రజలకు పారిశుధ్యం గురించి అవగాహన కల్పించడం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం తదితర కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ విస్తరణాధికారి జహీర్ బాష మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ పనులు పూర్తి చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల విరాళాలు సేకరణ



**ఉలవపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉలవపాడు నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇటీవల విజయవాడలో సంభవించిన వరదలలో నష్టపోయిన ప్రజలకు సహాయం అందించడం కోసం విరాళాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపి చంద్, ప్రకాష్ మాట్లాడుతూ సేకరించిన విరాళాలను త్వరలో ప్రభుత్వానికి స్వయంగా అందజేయనున్నట్లు తెలిపారు. 5 బృందాలుగా విడిపోయి అధ్యాపకుల సమక్షంలో ఉలవపాడు మొత్తం తిరిగి విద్యార్థులు విరాళాలు సేకరించారు.

## ఘనంగా కమ్యునిష్టు యోధుడు సీతారాం ఏచూరి సంతాపసభ



**నెల్లూరు,సెప్టెంబరు13 ప్రభాతవార్త -విద్య :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక డాక్టర్ శెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేం ద్రంలో కమ్యునిష్టు యోదుడు సీతాం ఏచూరి సంతాపసభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు తెలుగు రాష్ట్రం నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు కార్మిక సమస్యలను పరిష్కారానికి కృషిచేసిన ఏకైన నాయకుడు ఏచూరి అని కోనియాడారు. నిత్యం ప్రజల పక్షాన ఉంటూ అధికార పార్టీలను ప్రశ్నించేవారని అంతటి మహనీయుని ఆశయసాదనకు యువత కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏచూరిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉదయ్‌బాస్కర్, కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.డి రఫీ, శ్రీనానాయక్, ఎంవి చలపతి, విద్యాచరణ్, అంకయ్య, రమేష్ , రాము, కిషోర్, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళి



**గుడ్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు ఉద్యమ ముద్దుబిడ్డ, విరామం ఎరుగక అవిశ్రాంత కృషి చేసిన పోరాటయోధుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం, దేశ ప్రజలకు, కార్మిక కర్షక, నిరుపేదలకు, తీవ్ర నష్టమని సీపీఎం గుడ్లూరు మండల కమిటీ కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు ఆయన సంతాప సభలో అన్నారు. శుక్రవారం నాడు గూడ్లూరు హైస్కూల్ ఆవరణలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పిస్తూ విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈసంతాప సభకు సీపీఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్క్సిజం భారతదేశ పరిస్థితులకు వర్తింపచేసి విప్లవశక్తులను కొత్త పుంతలు తొక్కించడానికి కృషి చేసిన నిత్య శ్రామికుడు కామ్రేడ్ ఏచూరి అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి చనిపోవడం భారతదేశపు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి జి.స్టాలిన్, నాయకులు దామా కిష్ణయ్య, కొమరగిరి అంజయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఎస్‌కే ఖాదర్‌భాషా, నేలటూరి, పాలకుర్తి నాగేశ్వరరావు, ఐద్వామండల కార్యదర్శి సుంకర విజయలక్ష్మి, జంగాల గోపాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలలో పౌష్టికాహారం



**గుడ్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** సజ్జలు, రాగులు, జొన్నలు వంటి చిరు జదాన్యాలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసు కోవాలని సూపర్‌వైజర్ కామేశ్వరి తెలి పారు. శుక్రవారం ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు మండలం లోని టెట్టు సెక్టార్‌లోని ఏలూరుపాడు పం చాయతీ అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టి కాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ రక్తహీనత గురించి గర్భవ తులకు, బాలింతలకు తల్లులకు ఐరన్ ఎ క్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసు కోవాలని, అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు, పాలు, బాల సంజీవని, రోజువారి ఆహారంలో తీసుకో వాలని అలాగే మనకు అందుబాటులో ఉండే కూరగాయాలు, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని అలాగే సజ్జలు, జొన్నలు రాగులో తదితర చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని వీటన్నింటిని ఆహారంగా తీసుకోవడం వలన పౌష్టికాహార లోపాన్ని రక్తహీనతను నివారిస్తుందని తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం



**ఉలవపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు ధరిచేరవని కరేడు వైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉలవపాడు- 2 సచివాలయం పరిధిలోని హైస్కూల్ ప్రాంతంలో లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి వాడని వస్తువులలో నిల్వ ఉన్న నీటిని నీటిలో ఉన్న లార్వా కనుగొని పడవేయడం జరిగింది. వైద్యాధికారి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రజలకు డెంగ్యూ, వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సీతారాములు, ఏఎన్ఎం పద్మ, సరిత, గోవిందమ్మ, సీహెచ్ఓలు ఓ.స్వాతి, ఎస్.దివ్యత, వై.నగేష్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుంది



కలువాయి సెప్టెంబర్ 13 ప్రభా తవార్త తల్లులకు ,పిల్లలకు పౌష్టికాహారం అందించడం వల్ల వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందని సూపర్‌వైజర్ రాజేశ్వరమ్మ తెలిపారు. మండలంలోని ఉయ్యాలపల్లి పంచాయితీ కుల్లూరు సెక్టార్ నందు పోషణ మా సోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోషకాహారం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరగడంతోపాటు భవిష్యత్తులో ఎటువంటి వ్యాధులు రాకుండా కాపాడుతుందని ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు,ఎత్తులు పరిశీలించారు. ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లల్ని గుర్తించి వారికి మంచి పోషకాహారం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తల్లులు గర్భవతులు బాలింతలు, పిల్లలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గోన్నారు.

## గిద్దలూరులో పోషకాహార మాసోత్సవాలు



సైదాపురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త రాపూరు ప్రాజెక్టు పరిధిలోని మండలంలో ఉన్న గిద్దలూరు గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో సీడీపీఓ సునంద ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ పోషకాహార మాసోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులకు ఆరోగ్యం, పరిశుభ్రత, రక్తహీనత గ్రోత్‌పై పలు సలహాలపై అవగాహన కల్పించారు. గిద్దలూరు పీహెచ్‌సీ డాక్టర్ శ్రీధర్‌బాబు, సూపర్‌వైజర్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## డ్రైడే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి



కోవూరు, సెప్టెంబరు 13ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిం చేలా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా మలే రియా అధికారి డాక్టర్ హుస్సే నమ్మఅన్నారు.కోవూరు మండ లంగుమ్మలదిబ్బ తదితర ప్రాంతా ల్లో శుక్రవారం ఆమెపలు గృహాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి నిల్వలు, టైర్లు అటువంటి వాటి వలన దోమల ఉత్పత్తి జరిగి ప్రజల ఆరోగ్యానికి హానికరమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తప్పక తీసుకోవాలి



కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా ఐరన్ శాతం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తప్పక తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధి లోని తూర్పు దళితవాడలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్స వాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులకు ఐరన్ శాతం తక్కువగా ఉంటే కాన్పు కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాలు, గుడ్లు, పండ్లు, అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుశీల, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలి



కోవూరు,సెప్టెంబరు 13 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు బాలింతలు పౌష్టికాహార పాళ్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్స వాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహా రంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం ద్వారా వస్తున్న పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, దానిని వారు సక్రమంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆయాలు ఉన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలని , లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందని ఇనమడుగు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ ప్రాంతంలో మంగళవారం ఎఫ్‌డీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న బలవర్ధక పోషకాహారం కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## మున్సిపల్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇవో గోవిందయ్య



కావలి రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త కావలి పట్టణం రామమూర్తిపేటలోని సాయిబాబా గుడి వద్ద వున్న మున్సి పల్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం కావలి మండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో ఉపాధ్యాయుల అటెండెన్స్,విద్యార్థుల అటెండెన్స్,మధ్యాహ్న భోజన నిర్వహణ, వంటగది పరిశుభ్రత తదితర వాటిని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యం,నోటుపుస్తకాలు, పఠనా నైపుణ్యాలను విద్యార్థుల వారీగా పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.కిషోర్‌కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని కె.రాజ్యలక్ష్మి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార మాసోత్సవాలల్లో అయోడిన్ ఉపయోగాలు



కొడవలూరు సెప్టంబరు 3 ప్రభాతవార్త: సౌత్ గండవరం పంచాయితీలోని, తాటాకు దిన్నె అంగన్వాడీ సెంటర్ నందు శుక్రవారం యల్లాయ పాలెం సెక్టార్ పౌష్టికాహార మాసోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్‌వైజర్ వి.పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె తల్లులకు వెయ్యి రోజుల సంరక్షణ గురించి కూరగాయలను వంటలో ఉపయోగించు తీరు. అంతేకాక వంటల్లో అయోడిన్ ఉప్పు ఎలా వాడాలి అనే అంశాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మస్తాన్‌వలి, పంచాయితీ కార్యదర్శి దామోదర్, మహిళా పోలీసు బదుల్లాబి, అంగన్వాడీ కార్యకర్తలు: అరుణ, ప్రసున్న, కామేశ్వరి, పోస్ట్‌మెన్ భాస్కర్ గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు 3వ సారి సేవలందించిన సంయుక్త సేవా సంస్థ



కావలి రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త దాతల సహకారంతో సంయుక్త సేవా సంస్థ వరదలలో నష్టపోయిన విజయవాడ వరద బాధితులకు మూడవ సారి శుక్రవారం విజయవాడలోని కండ్రిక, తదిగోపల దగ్గర తన్నేరు ప్రాంత వరద బాధితులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో 400 దుప్పట్లు, 5 బస్తాల వాటర్ ప్యాకెట్లు, 300 ప్యాకెట్ల కందిపప్పు, 15 బస్తాల బియ్యం, 36 టవల్స్, 24 సిల్వర్ వాటర్ బాటిల్స్,50 బ్రెడ్ ప్యాకెట్లు, 20 గౌన్లు, 30 డ్రస్‌టాప్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా కానిస్టేబుల్ మూసా కరీముల్లా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, నిర్మల, షేక్ మహబూబ్‌బాషా, జానీబేగం, రిజ్వాన, మువ్వల కళ్యాణ్‌లు పాల్గొని వరద బాధితులకు సేవలు అందించారు. కానిస్టేబుల్ షేక్ మూసాకరీముల్లా మాట్లాడుతూ కావలి పట్టణం నుండి విజయవాడ వచ్చి వరద బాధితులకు అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆటో డ్రైవర్ సురేంద్ర ద్వారా సహకారం అందించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాను పాల్గొని సేవలు అందించినందుకు ఎంతో సంతోషంగా వుందన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా మూడవ సారి వరద బాధితులకు సేవలు అందించడం ఆనందంగా వుందన్నారు. అడిగిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. దాతలు సహకరిస్తే మరోసారి కూడా వరద బాధితులకు సేవలు అందించేందుకు సిద్ధంగా వున్నానన్నారు. తనను అన్ని విషయాలలో ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న తమ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓవెల్ మినర్వ పాఠశాలలో సైన్స్‌లాంచర్




కావలి రూరల్, సెప్టెం బర్ 13, ప్రభాతవార్త స్థానిక రాజావీ ధిలో గల ఓవెల్ మినర్వ పాఠశాల నందు విద్యా ర్థుల్లో శాస్త్ర విజ్ఞానాన్ని పెం పొందించుటకు శుక్రవారం ప్రత్యేకంగా సైన్స్ లాంఛ ర్-1 నిర్వహించారు.ఇందులో విద్యార్థులు వారి వారి విజ్ఞానానికి సంబం ధించి హెడ్జ్‌బిట్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు ఇంటూరి శివయ్య మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానాన్ని అధ్యయనం చేయడం ద్వారా పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని వారి ఉన్నత విజ్ఞానం, విలువలు దేశ ప్రగతికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జయదేవ్, జీఎం మహదేవయ్య, సైన్సు కన్వీనర్ నరేష్, కోకన్వీనర్ సుమలత, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

## విజయంతానికి గోడపత్రిక ఆవిష్కరణ



ఇందుకూరుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 8 సచివాలయాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం అంగన్‌వాడీ స్కూళ్లు ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్ నందు డీవార్మింగ్ కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజీ టాబ్లెట్లను వైద్య సిబ్బంది, ఆశా వాలంటీర్లు మింగించాలని మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వరనాయుడు తెలియజేశారు. శుక్రవారం ఇందుకు సంబంధించి వాల్‌పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల రక్తహీనత పోషకాల లోపం ఆకలి మందగించటం నీరసం మరియు ఆందోళన కడుపునొప్పి వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం లాంటి అనేక సమస్యలు ఉత్పన్నమై పిల్లలు ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడుతూ ఉండటం వల్ల చదువుపై ఏకాగ్రత లేక ఇబ్బంది పడుతూ ఉంటారని దీన్ని అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని, మింగేటట్లు వైద్య సిబ్బంది, ఆశా వాలంటీర్ల బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్లు రమా, సతీష్‌బాబు, 104 వైద్య సిబ్బంది లక్ష్మణ్, సుల్తాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారణ సాధ్యం



దగదర్తి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారణ సాధ్యమని, ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యం.సౌజన్య తెలిపారు. దగదర్తి మండలం వెలుపోడు పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జాతీయ పౌష్టికాహార మాసోత్స వాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌజన్య మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, చిన్నార్లు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తాజా ఆకుకూరలు, కూరగాయలు తరచూ తినాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పాలు, గుడ్లు, బాలామృతం, బాల సం జీవని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు యం.ఆదిలక్ష్మి, టి.సునీత,జి.రమాదేవి, బి.రజని, యం.రమణమ్మలు పాల్గొన్నారు.

## కావ్య ఆప్యాయ పలకరింపే మాకు కడుపునిండినంత



జలదంకి, సెప్టంబర్13,ప్రభాతవార్త:కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి పేదలమైన మామీద చూపుతున్న ఆదరాభిమానాలుఎనలేనిదని, ఆయనకు మేము ఎక్కడ తారసపడిన ఎంతమందిలోనైన బాగున్నార అంటు పేరుపెట్టి పిలిచేవైనం మాకు కడుపునింపినంతసంతృప్తిని కలిగిస్తుందని మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు దేవరపల్లి శ్రీనివాసులు అన్నారు.కావలి ఎంఎల్ఏగ కావ్యా,ఉదయగిరి శాసనసభ్యుడిగ కాకర్ల సురేష్ గెలుపొందితే 101 టెంకాయలు కొడతామని మొక్కుకున్న సందర్భంగ శుక్రవారం దేవరపల్లి,కుటుంబ సభ్యులు,బంధు మిత్రులుమాతమ్మ తల్లికి మొక్కు తీర్చుకునే కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగ జమ్మలపాళెంలో వేంచేసివున్న మాతాపరమేశ్వరి అమ్మవారి గుడికి గ్రామ అరుందతీ వాడలోని తన నివాసంనుంచి ఊరేగింపుగ బయలు దేరారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు,ఈకార్యక్రమం కాలనీలో ప్రత్యేకతను చాటుకుంది.తమ అబిమాన నాయకులపై ఉన్న అంచెలంచెల ప్రేమ ఫలితంగానే శ్రీనివాసులు అనుకున్న కార్య క్రమం నిర్వహించారని ఆమాత వారి కుటుంబాన్ని సర్వదా కాపాడాలని దీవించారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలనపై సమీక్ష సమావేశం



కందుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త కందుకూరు మండలం మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్‌డీ జువేరియా భాను ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీన జరగబోవు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి శుక్రవారం స్థానిక ఆరోగ్య వైద్య కేంద్రంలో సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలో గల సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ 400 ఎంజీ నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయాలని, ఈ మాత్రల పంపిణీ అన్ని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలు మరియు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఉచితంగా ఇవ్వాలని తెలిపారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు వివిద రకాలైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. ముఖ్యంగా రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం వంటివి ఎదుర్కొనాల్సి వస్తుంది. అలాగే ఈ నులిపురుగుల నిర్మూలన వలన రక్తహీనతను నివారిస్తుంది. అదే క్రమంలో పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ స్కూల్‌కు ,పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లని వారందరిని గుర్తించి వందశాతం పూర్తి చేయాలని చెప్పారు. మిగిలిన వారిని మాప్ అప్ డే రోజు 25వ తేదీ వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ బి.వరలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, ఎన్‌వి సుశీల, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా కాలనీలో దేవాలయం కడుతూ మమ్మల్ని రానివ్వకపోవడం అన్యాయం



కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త ఎస్సీ,ఎస్టీ కాలనీలో దేవాలయం కడుతూ మమ్మల్ని రానివ్వకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. శుక్రవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడారు. కావలి రూరల్ మండలం సిరిపురం, నారాయణపురం మధ్య ఎస్సీ కాలనీల పక్కన వున్న ప్రభుత్వ స్థలంలో శ్రీకృష్ణ దేవాలయాన్ని నిర్మిస్తున్నారన్నారు. దళితుల్ని, గిరిజనుల్ని దేవాలయాల్లోకి రానిచ్చేది లేదని, నిర్మాణంలో భాగస్వామ్యం కూడా చేయమని యాదవ కులస్తులు తెగేసి చెప్పడం దుర్మార్గ మన్నారు. ఎస్సీ కాలనీలో 150 ఇళ్లు, గిరిజనుల 100 ఇళ్ల మధ్య ప్రభుత్వ స్థలంలో శ్రీకృష్ణ దేవాలయం నిర్మించడం సంతోషం అయినప్పటికీ కాలనీ వాసులను రానివ్వమని, భాగస్వామ్యం లేదని చెప్పడం దారుణమన్నారు. ప్రభుత్వ స్థలంలో కాలనీ పక్కన దేవాలయం నిర్మించి ఎస్సీలను, గిరిజనులను రానివ్వమనడం సహించేది లేదని హెచ్చరికలు చేశారు. దేవాలయ నిర్మాణానికి చందాలు అందరం కలిసి వేస్తామని చెప్పినా కూడా తీసుకోవడం లేదన్నారు. మా కాలనీలో కట్టే దేవాలయాలకు మాకు హక్కు లేదనడం ఒప్పుకోమన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. ఎట్టి పరిస్థితులలో ప్రభుత్వ భూమిలో దేవాలయం నిర్మించే సమయంలో తగాదాలు పడితే అనుమతులు ఇవ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకీర్తి వెంకట్రావు, రమేష్, ఆలూరి బ్రహ్మయ్య, తిరుపతయ్య, దళితులు, గిరిజనులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం అత్యంత విచారకరం

### వివిధ సంఘాల బాధ్యులు సి.శారద

కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త సిపియం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం అత్యంత విచారకరమని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, వివిధ సంఘాల బాధ్యులు చాకలకొండ శారద తెలిపారు. సిపియం ఎదుగుదలకు, ప్రజా పోరాటాలకు ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సీతారాం ఏచూరి వంటి నాయకుడుగా నేటి విద్యార్థులు, యువత ఎదగాలన్నారు. ఏచూరి బాటలో, ఆయన ఆశయాల సాధనలో యువత, విద్యార్థులు నడవాలన్నారు. నేషనల్ ఫ్రంట్‌లో కీలకపాత్ర పోషించి వామపక్ష పార్టీలకు ఆశాదీపంగా నిలిచాడన్నారు. మూడు రాష్ట్రాలలో సిపియం గెలుపుకు కృషి చేసిన రాజకీయ దిట్ట ఏచూరి అన్నారు. సమకాలిన భారత రాజకీయ రంగంలో ఆయన అరుదైన ఆణిముత్యమన్నారు. సీతారాం ఏచూరి తెలుగు వారు గర్వించదగిన దిట్టగా ఎదిగి దేశ వ్యాప్త క్రియాశీల నేతగా బదుగు, బలహీనవర్గాల మహిళల కోసం నిరంతరం పోరాడారన్నారు.సీతారాం ఏచూరికి రెడ్ సెల్యూట్ చేస్తున్నామని తెలిపారు.

## మూతబడిన ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ ప్రజలకు అందుబాటులో తీసుకోరండి జిల్లా ఐయుఎంఎల్ పార్టీ



నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త నెల్లూరు ఐయుఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏస్ లవన్నను ఐయుఎంఎల్ పార్టీ స్టేట్ మీడియా ఇంచార్జి మహమ్మద్ హసన్ బేగ్, మర్రిపాడు మండల ఇంచార్జి సయ్యద్ కరిముల్లా మర్రిపాడు మండలం, సందవరం గ్రామంలో అమలులో ఉన్న ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నందవరం గ్రామంలో అమలులో ఉన్న ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ గత ఏడు సంవత్సరాల నుండి మూతబడి ప్రజలకు అందుబాటులో లేకపోవడం వలన ఆ ప్రభుత్వ డిస్పెన్సరీ మీద ఆధారపడి వైద్యం పొందుతూ ఉండిన వేలాది మంది ప్రజలు, గత ఏడు సంవత్సరాల నుండి పూర్తిగా మూతబడి ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి జిల్లా రెవెన్యూ అధికారి లవన్నని కలిసి సమస్యను వివరించి వైద్యులను నియమించి ప్రభుత్వ యునాని డిస్పెన్సరీని ప్రజలకు అందుబాటులోనికి తీసుకొని రావాల్సిందిగా ఐయుఎంఎల్ పార్టీ స్టేట్ మీడియా ఇంచార్జి మహమ్మద్ హసన్ బేగ్, మర్రిపాడు మండల ఇంచార్జి సయ్యద్ కరిముల్లా కోరారు.

## జర్నలిస్టులకి ఇంటి స్థలాలు కేటాయించండి



నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) జిల్లా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జాప్ రాష్ట్ర అధ్యక్షుడు రవితేజ, జిల్లా కమిటీ సభ్యులు కలెక్టర్ ఆనంద్‌తో మా ట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ముఖ్యంగా అనేక మంది వర్కింగ్ జర్న లిస్టులకు ఇంటి స్థలాలు లేవని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకి 18 అంకణాల స్థలాన్ని కేటాయిం చాల్సిం దిగా కలెక్టర్‌ని కోరారు. అలాగే అక్రిడియేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఉన్నాయని, చిన్న పత్రికల జర్నలి స్టులకి కూడా అక్రిడియేషన్ మంజూరు విషయంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అక్రిడియేషన్ సమస్యల్ని పరిష్కరించి ప్రతి జర్నలిస్ట్‌కి అక్రిడియేషన్ వచ్చేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్‌లపై జరుగుతున్న దాడులు అంశం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆనంద్‌ని కోరారు. అలాగే జిల్లాలో అందరి జర్నలిస్ట్‌లకి అనుకూలంగా ఒక ప్రెస్ క్లబ్ ఏర్పాటుకి స్థలం కేటాయించాలని భవన నిర్మాణానికి సహకరించాలన్నారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాల మంజూరు కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. జాయింట్ సెక్రటరీ మధు, మురళి, సభ్యులు వెంకయ్య, సుధీర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తల్లీ-బిడ్డకు శ్రేయస్కరం



వింజమూరు, సెప్టెంబర్13ప్రభాతవార్త: పౌష్టికాహారం తల్లీ,బిడ్డకు శ్రేయస్కరమని వింజమూరు ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజా కుమారి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చింతల పాళెం, ఎ.కిస్తీపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్స వాల కార్యక్రమంలో భాగంగా ఆయా కేంద్రాల్లోని గర్భవతులు, బాలింతలు , చిన్నా రులతో , తల్లిదండ్రులతో పౌష్టికాహారం ప్రాము ఖ్యతను గురించి వివరించారు. ఈసందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రా ల్లోని బాలింతలు, గర్భవతులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు. అంగ న్‌వాడీ కార్యకర్తలు ఆయా ప్రాంతాల్లోని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పిస్తూ వారికి పౌష్టికాహార లోపం వలన జరిగే అనర్థాలను వివరిం చాలన్నారు. సూపర్‌వైజర్ సుజాత, కార్యకర్త జ్యోతి, పద్మ, తల్లు లు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవా కమిటీ

వింజమూరు, సెప్టెంబర్13ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో ఈనెల 17నుండి అక్టోబరు 2వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించేలా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ రాజేష్‌బాబు తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో ప్రజలకు అవగాహనతోపాటు గ్రామాల్లో మొక్కలు నాటడం, శ్రమదానం ద్వారా గుంటల్లో , చెరువుల్లో వ్యర్థాలు తొలగించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. చెత్తకుప్పలు, కొళాయి ప్రాంతాల్లో మెగా శుభ్రతా డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. సఫాయి ఖర్మాచారులకు సేఫ్టీ పరికరాలు అందిస్తామన్నారు. అందులో భాగంగానే వింజమూరు మండల కమిటీ చైర్మెన్‌గా ఎంపిడిఒ రాజేష్‌బాబు, తహసిల్దార్ హమీద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వరప్రసాద్, వైద్యాధికారి మురళీధర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు షకీల, సుజాతలు నూతన కమిటీ సభ్యులుగా ఉంటారన్నారు. గ్రామ పంచాయతీ ఇన్‌చార్జ్‌లు కూడా వింజమూరు పంచాయతీ ఇన్‌చార్జ్‌గా ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, ఎ.కిస్తీపురం, బుక్కాపురం ఇన్‌చార్జ్‌గా ఎపిఎం కృష్ణారావ్ , రావిపాడు , ఊటుకూరుకు ఎం.సుభాని, కాటేపల్లికి సయ్యద్ ఫిరాన్,జనార్థనపురం, చాకలికొండ కు ఎ.శివనాగప్రసాద్, నల్లగొండ్ల, గుండెమడకల ఇన్‌చార్జ్‌గా వైష్ణవి, శంఖవరం, నందిగుంకు మనోహర్‌లను నియమించామన్నారు. 17న కార్యక్రమాన్నిమండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభిస్తామన్నారు. అదే రోజు ఇన్‌చార్జ్‌లుగా నియమిం చిన అధికారులు తమ పంచాయతీలకు వెళ్ళి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

## కొడవలూరులో విద్యుత్ అంతరాయం

కొడవలూరు సెప్టంబరు 13 ప్రభాతవార్త: కొడవలూరు మండలంలోని ఉన్న 5 విద్యుత్ సబ్‌స్టేషన్లలో ప్రతి నెల రెండోవ శనివారం సబ్‌స్టేషన్ మరమత్తులు జరుగుతున్న విషయం విదితమే, ఈ మరమత్తుల నిమిత్తం శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, మండల ప్రజలు గమనించగలరని కొడవలూరు మండలం, విద్యుత్‌శాఖ, ఎఇ మోగిలి రాములు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

